క్లుప్తంగా

ఎమ్మెల్యే పరామర్శ



శాయంపేట : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిందం రవి తండ్రి వైకుంఠం ప్రథమ వర్ధంతి ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరై బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలెపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ చల్లా చక్రపాణి, నాయకులు మారపల్లి రవీందర్, కట్టయ్య, రవి, రాజేందర్, శ్రీనివాస్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



శాయంపేట : మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు, సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి మామ వైద్యుల వీరారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

కొనసాగుతున్న ధనుర్మాసోత్సవాలు



ఆత్మకూరు : మండల కేంద్రంలోని శ్రీవేణు గోపాలస్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆదివారం గోదాదేవికి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు అమ్మవారికి సారెను అందచేశారు. అర్చకులు ఆరుట్ల మాధవమూర్తి ప్రత్యేక పూజలు చేశారు.

సమాచారం ఇస్తలేరు

ఐనవోలు : మండల కేంద్రంలోని శ్రీమల్లికార్జునస్వామి ఆలయంలో జాతర సందర్భంగా జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల సమాచారం ఇవ్వడం లేదని కమిటీ సభ్యుడు మజ్జిగ జైపాల్ ఆదివారం ఓ ప్రకటనలో ఆరోపించారు. ఆలయ ఈఓ అద్దంకి నాగేశ్వర్‌రావు కమిటీకి తెలపడం లేదని, 2023 అక్టోబర్ 6న కాల పరిమితితో 11 మంది సభ్యులతో ఆలయ రెన్నోవేషన్ కమిటీ ఏర్పడిందని తెలిపారు. సమాచారం ఎందుకు ఇవ్వడం లేదో ఈఓను కలువడానికి సభ్యులు వెళ్లగా ఆయన అందుబాటులో లేరని, ఫోన్ ద్వారా అడుగగా గత మూడు నెలలుగా కమిటీ గురించి తనకు ఎలాంటి సమాచారం అందలేదని సమాధానం చెప్పడం సరికాదన్నారు.

విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించాలి

ఆత్మకూరు : విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించాలని హనుమకొండ రూరల్ డీఈ సామ్యనాయక్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. పేరుకుపోయిన బకాయిలను చెల్లించాలని కోరారు. విద్యుత్ బిల్లులు చెల్లించి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

పథకాలను వివరించేందుకే భారత్ సంకల్ప్ యాత్ర



మడికొండ: కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలోకి తీసుకెళ్లేందుకే వికసిత భారత్.. సంకల్ప్ యాత్ర కార్యక్రమం అని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ అన్నారు. నోడల్ ఆఫీసర్ మడికొండ యూనియన్ బ్యాంకు మేనేజర్ చుక్క వంశీ ఆధ్వర్యంలో మడికొండ చౌరస్తాలో వికసిత భారత్.. సంకల్ప్ యాత్ర కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ శాఖ అధికారుల సహకారంతో కేంద్ర ప్రభుత్వ పథకాలను నేరుగా ప్రజల్లోకి తీసుకెళ్లి లబ్ధిజరిగేలా చూడడమే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ మహేందర్‌రావు, డాక్టర్ నవీన, కృషి విజ్ఞాన కేంద్ర వెటర్నరీ సైంటిస్ట్ శశాంక్, ఏఈఓ భరత్, యూనియన్ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ గీత, బీజేపీ నాయకులు పొనగోటి వెంకట్‌రావు, గద్దం మహేందర్, కందుకూరి బాలరాజు, వస్కుల మౌళి, గద్దం శ్రీధర్, కిరణ్, బైరపాక వెంకటేష్, దారావత్ సునీల్, దార ధనుంజయ్, దుపెల్లి అరవింద్, చట్ల అజయ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులను త్వరగా ఆన్‌లైన్ చేయాలి



ఎల్కతుర్తి : తహసీల్దార్ కార్యాలయంలో ఆన్‌లైన్ నమోదును పరిశీలిస్తున్న ట్రైనీ కలెక్టర్



దామెర : నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి మాధవీలత



ఆత్మకూరు : ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలిస్తున్న ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి

- సిబ్బంది రెండు దఫాలుగా విధులు నిర్వర్తించాలి
- ప్రజాపాలన దరఖాస్తుల నమోదును పరిశీలించిన ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా

ఎల్కతుర్తి : ప్రజాపాలనలో స్వీకరించిన అభయహస్తం దరఖాస్తులను ఒక్కో ఆపరేటర్ రోజుకు వంద దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రజా పరిషత్, తహసీల్దార్ కార్యాలయాలను ఆమె సందర్శించారు. గత నెల 28వ తేదీ నుంచి ఈనెల 06 వరకు స్వీకరించిన దరఖాస్తులను ఈనెల 12వ తేదీలోగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులకు ఆదేశించారు. సిబ్బంది రెండు దఫాలుగా విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. మొదటి షిఫ్ట్ ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు, రెండో షిఫ్ట్ మధ్యాహ్నం 1నుంచి రాత్రి 9గంటల వరకు విధులు నిర్వహించి తప్పులు లేకుండా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు నమోదు చేయాలన్నారు. ఈ ప్రక్రియను త్వరతిగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఆమె వెంట సీసీ శర్మ, ఎంపీఓ రవి, సీనియర్ అసిస్టెంట్ నెహ్రూ, సిబ్బంది ఉన్నారు.

ఆత్మకూరులో..

ఆత్మకూరు : ప్రజాపాలన కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియ మండల పరిషత్ కార్యాలయంలో ప్రారంభంకాగా ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి పర్యవేక్షించారు. మండలంలో మొత్తం 10,922 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఆన్‌లైన్ ప్రక్రియ ఈనెల 12వ తేదీలోపు పూర్తి చేస్తామన్నారు. సిబ్బంది కూడా నిబద్ధతతో పనిచేయాలని, తప్పులు దొర్లకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు.

దామెరలో..

దామెర : ప్రజాపాలన కార్యక్రమం ద్వారా స్వీకరించిన దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మాధవీలత అన్నారు. మండల కేంద్రలోని తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో నిర్వహిస్తున్న దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పలు గ్రామాల్లో అభయహస్తం ఐదు గ్యారంటీల కోసం చేసిన దరఖాస్తుల్లో తప్పులు లేకుండా ఆన్‌లైన్ చేయాలని సూచించారు. ఆమె వెంట ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు, సిబ్బంది తదిరులు ఉన్నారు.

ఆత్మస్థైర్యానికి కరాటే దోహదం



పరకాల : కరాటే క్రీడాకారిణిని అభినందిస్తున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి



దామెర : కాంగ్రెస్‌లో చేరుతున్న నాయకులతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

పరకాల : ఆత్మస్థైర్యానికి కరాటే దోహదపడడంతో పాటు ఆరోగ్యంగా జీవించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. క్రియేటీవ్ కరాటే ఆధ్వర్యంలో 32వ ఇంటర్‌స్టేట్ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ 2024 పోటీలను పట్టణంలోని ఇండోర్ గ్రౌండ్‌లో ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జాతీయస్థాయి కరాటే చాంపియన్ షిప్ పోటీలకు పరకాల వేదికగా నిలవడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి పాఠశాలలో క్రీడలను ప్రోత్సహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దాడులు జరిగినప్పుడు ఆత్మరక్షణకు కరాటే ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్రియేటీవ్ కరాటే వ్యవస్థాపకుడు మాడ సంపత్‌కుమార్, కౌన్సిలర్ పంచగిరి జయమ్మ, నాయకులు కొలుగూరి రాజేశ్వర్‌రావు, చిన్నాల గోనాథ్, ఎండీ. రజాక్ తదితరులు పాల్గొన్నారు.

దామెర : క్షేత్రస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. మండలంలోని సీతారాంపూర్ ఉపసర్పంచ్ కావటి రవితో పాటు పలువురు వార్డు సభ్యులు బీఆర్‌ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరగా ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసంలో జరిగిన కార్యక్రమంలో రేవూరి మాట్లాడారు. ఐదు గ్యారెంటీల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతిఒక్కరికీ లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పాలెపాక శ్రీనివాస్, మండల అధ్యక్షుడు ప్రకాశ్‌రెడ్డి, నాయకులు గుడిపాటి శ్రీధర్‌రెడ్డి, రవీందర్, లింగారెడ్డి, సుధాకర్, బాబు, అనిల్ ఉన్నారు.

అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ



ఎల్కతుర్తిలో ఇంటింటికి అయోధ్య రాముడి అక్షింతలు పంపిణీ చేస్తున్న నాయకులు

ఎల్కతుర్తి : మండల కేంద్రంలోని శ్రీ వీరభద్రస్వామి శివాలయంలో బీజేపీ నాయకులు వీరభద్రస్వామి శివాలయం నుంచి అయోధ్య రాముడి అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ నెల 22వ తేదీన అయోధ్యలో సీతారాముల విగ్రహాల ప్రతిష్ఠాపన ఉత్సవాలు జరగనున్న నేపథ్యంలో దేవాదాయ శాఖవారు సీతారాముల వారి అక్షింతలు ఇంటింటికి చేరే విధంగా చర్యలు చేపట్టారు. బీజేపీ నాయకులు, మహిళలు కలిసి శ్రీరాముని నామస్మరణం చేసుకుంటూ ఇంటింటికీ చేరవేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమ్మిడి నిరంజన్‌రెడ్డి, బీజేపీ నాయకుడు పెరుకు మధుసూధన్, అర్చకుడు నందనం రవికుమార్, మహిళలతో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మరోసారి 'పీఆర్టీయూ' రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా చంద్రయ్య

మడికొండ: హైదరాబాద్ రంగారెడ్డి జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో పీఆర్టీయూ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కాజీపేట మండలం మడికొండ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు మన్నె చంద్రయ్యను మరోమారు రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా ఎన్నుకున్నారు. కాగా, తన ఎన్నికకు సహకరించిన పీఆర్టీయూ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు ఉమాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పర్వతి సత్యనారాయణ, తదితరులకు మన్నె చంద్రయ్య కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు.

నేటి నుంచి రైల్వే సంఘ్ రిలే నిరాహార దీక్షలు

కాజీపేట రూరల్: రైల్వే కార్మికుల డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ కాజీపేట రైల్వే స్టేషన్ ఎదుట రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ఆధ్వర్యంలో సోమవారం నుంచి గురువారం వరకు రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు రైల్వే సంఘ్ లోకో రన్నింగ్ బ్రాంచ్ వర్కింగ్ చైర్మన్ రాజ్‌కుమార్, హెడ్ క్వార్టర్ బ్రాంచ్ చైర్మన్ నర్సింగరావు ఆదివారం తెలిపారు. నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ రైల్వే మెన్ (ఎన్ఎఫ్ఐఆర్) అండ్ జాయింట్ ఫోరం ఫర్ రిస్టోరేషన్ ఆఫ్ ఓల్డ్ పెన్షన్ స్కీమ్ పిలుపు మేరకు నాలుగు రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగులకు నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని వర్తింపజేయాలనే డిమాండ్‌తో దీక్షలు చేపడుతున్నట్లు తెలిపారు. రిలే నిరాహార దీక్షల్లో జంక్షన్‌లోని అన్ని బ్రాంచీల రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ నాయకులు పాల్గొనాలని కోరారు.

21న ఓసిటీ రెసిడెంట్స్ అసోసియేషన్ ఎన్నికలు

కాశిబుగ్గ: ఈనెల 21న గ్రేటర్ వరంగల్ 19వ డివిజన్ ఓసిటీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు. ఈమేరకు ఓసిటీలో ఆదివారం నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో పాత కమిటీని రద్దు చేసి ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. ఈనెల 17న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ, 18న నామినేషన్ల పరిశీలన, 19న ఉపసంహరణ, సాయంత్రం 5 గంటలకు అభ్యర్థుల తుది జాబితా ప్రకటన, 21న ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ఎన్నికలు, అనంతరం లెక్కింపు ఉంటుందని వివరించారు. ఈ కమిటీ కాల పరిమితి 2ఏళ్లు ఉంటుందని పేర్కొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటుతాం

- మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్



మాట్లాడుతున్న అరూరి రమేష్

ఐనవోలు : రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో సత్తా చాటుతామని బీఆర్‌ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఐనవోలు, వర్ధన్నపేట బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. నియోజకవర్గ ప్రజలు నా గెలుపు కోసం కష్టపడ్డారని, చిన్న తప్పిదాలతో ఓడిపోయామన్నారు. ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజం అన్నారు. ఉద్యమ పార్టీకి పోరాటాలు చేయడం కొత్తకాదని, గతంలో తమ పార్టీ నాయకులు పదవులను గడ్డిపోచలాగా వదిలేశారని అన్నారు. కార్యకర్తలు ఎవరు అధైర్యపడొద్దన్నారు. నిరంతరం ప్రజల్లోనే ఉంటూ అందరికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఓటమి తప్పిదాలు తెలుసుకుని రానున్న ఎన్నికల్లో మళ్లీ తప్పిదాలు జరగకుండా జాగ్రత్తపడుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, నియోజకవర్గ అభివృద్ధి కొనసాగించాలన్నారు. నిత్యం ప్రజా సమస్యల పరిష్కారంపై పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, జెడ్పీవైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, ఎంపీపీలు మధుమతి, అప్పారావు, జెడ్పీటీసీ భిక్షపతి, జిల్లా ఆత్మ చైర్మన్ గోపాల్ రావు, జెడ్పీ కో ఆప్షన్ ఉస్మాన్ అలీ, పీఏసీఎస్ చైర్మన్ రాజేష్‌ఖన్నా, స్వామి రాయుడు, మోహన్, సమ్మయ్య, తక్కళ్లపెల్లి చందర్ రావు, బాబు, సాంబయ్య, సోమేశ్వర్‌రావు, గుంశావలి, సంపత్‌రెడ్డి, గోపాల్‌రావు పాల్గొన్నారు.

శబరిమలకు బయలుదేరిన స్వాములు



ఇరుముడితో శబరిమలకు వెళ్తున్న స్వాములు

శాయంపేట : మండల కేంద్రంలోని అయ్యప్ప మాలధారులు ఆదివారం శ్రీమత్స్యగిరి స్వామి ఆలయంలో ఇరుముడి వేసుకుని శబరిమలకు బయలుదేరారు. అయ్యప్ప శరణుఘోష నడుమ గురుస్వామి రాచర్ల ప్రకాశ్ అయ్యప్ప స్వాములకు ఇరుముడి కట్టారు. ఆలయ కమిటీ చైర్మన్ సామల భిక్షపతి, గురుస్వాములు సామల రవీందర్, పసునూటి భిక్షపతి, దిడ్డి రమేష్, బొల్లపల్లి సదానందం, సతీష్, కిషన్, సుమన్, ప్రశాంత్, రాము, ప్రసాద్, ప్రదీప్, ప్రవీణ్, వంశీకృష్ణ, క్రాంతికుమార్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ కార్యకర్తలు అధైర్యపడొద్దు



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి

ఆత్మకూరు : నియోజకవర్గంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు అధైర్యపడొద్దని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సూచించారు. హనుమకొండలోని ఆయన స్వగృహంలో ఆదివారం బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో పదేళ్ల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్‌ఎస్ పాలన కొనసాగిందని అన్నారు. గెలుపోటములు సహజమని, కార్యకర్తలు నిరాశ పడొద్దని అన్నారు. రాబోయే పార్లమెంటు, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. పదేళ్లలో బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధిని ప్రజలు గుర్తిస్తారని ఆశించారు. ఈ సమావేశంలో నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

విద్యారణ్యపురి/హన్మకొండ: పెన్షనర్ల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి హామీ ఇచ్చారు. హనుమకొండలోని రాంనగర్‌లో రిటైర్డ్ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఆర్‌సీటీఏ) భవనంలో సంఘం అధ్యక్షుడు పులి సారంగపాణి అధ్యక్షతన విశ్రాంత ఉద్యోగుల దినోత్సవం (పెన్షనర్ల డే) ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెన్షనర్ల భవన్ శాశ్వత పరిష్కారం కోసం సహకారం అందిస్తానని చెప్పారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్ మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించి, పీఆర్‌సీ, ఈహెచ్‌ఎస్ సదుపాయాలు కల్పించాలని కోరారు. మొదటి తేదీనే పెన్షన్ విడుదల చేసి, పీఆర్సీ, డీఏలు ఇవ్వాలని సూచించారు. జిల్లా అధ్యక్షుడు పులి సారంగపాణి మాట్లాడుతూ వృద్ధుల సంక్షేమం ఉచిత వైద్య సహాయం వంటి సేవలను పటిష్టం చేయాలన్నారు. అనంతరం, 2009లో ఉద్యోగ విరమణ పొందిన వారిని సన్మానించారు. క్రీడాపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సత్యనారాయణరావు, సలహాదారులు అంపశయ్య నవీన్, నర్సింహారెడ్డి, బాధ్యులు డాక్టర్ ఎన్‌వీఎస్.చారి, కృష్ణమూర్తి, ప్రభాకర్ ప్రకాశ్, తూపురాణి సీతారాం, నర్సింహారెడ్డి, వాసం శ్రీనివాస్, అసోసియేషన్ బాధ్యులు పాల్గొన్నారు.

నవనీతకు డాక్టరేట్



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధకురాలు ఎ.నవనీతకు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. అనలసిస్ ఆఫ్ హైపర్ఫార్మెన్స్ ఫినఫెట్ బేస్డ్ డిజిటల్ సర్క్యూట్స్ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి నవనీతకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ మల్లారెడ్డి తెలిపారు. కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని కొత్తగూడెం ఇంజనీరింగ్ కళాశాల డాక్టర్ భిక్షాలు పర్యవేక్షణలో నవనీత తన పీహెచ్‌డీ పూర్తిచేశారు. హైదరాబాద్‌లోని ఎంజీఐటీలో ఈసీఈ విభాగంలో ఆమె అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు.


వైద్య సేవలను వినియోగించుకోవాలి



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

శాయంపేట : లేబర్‌కార్డు కలిగిన కార్మికులకు లేబర్ శాఖ ద్వారా అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రతి ఒక్క కార్మికుడు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ రవి కోరారు. గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆదివారం లేబర్‌శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మికులు అనారోగ్యం చెందితే ప్రైవేట్ ఆసుపత్రుల్లో చేరుతున్నారని, ఆర్థిక స్థోమత లేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. లేబర్‌శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా ఈసీజీ, లివర్ టెస్ట్, 50రకాల రక్త, మూత్ర పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్య పరీక్షల్లో వ్యాధులు నిర్ధారణ చేసి ఆసుపత్రులకు రెఫర్ చేస్తున్నట్లు తెలిపారు. మాజీ కార్పొరేటర్ బాసాని శ్రీనివాస్, సిబ్బంది కిశోర్, అనిల్, సాయికుమార్, కరిష్మా, భావన, మణిచందన, సందీప్ పాల్గొన్నారు.

నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఏఐఎస్‌ఎఫ్ నాయకులు

కేయూ క్యాంపస్: అణగారిన వర్గాలను విద్యకు దూరం చేసే జాతీయ నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలని ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర యూనివర్సిటీస్ ఇన్‌చార్జ్ రెహమాన్ డిమాండ్ చేశారు. ఈనెల 12న చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈమేరకు చలో పార్లమెంట్ వాల్ పోస్టర్లను కాకతీయ యూనివర్సిటీలోని పరిపాలన భవనం వద్ద ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగాన్ని కార్పొరేటీకరణ, కాషాయీకరణ చేయాలని కేంద్రం కుట్రలు పన్నుతోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ హనుమకొండ జిల్లా కార్యదర్శి భాషబోయిన సంతోష్, జిల్లా నాయకులు వేల్పుల చరణ్‌యాదవ్, బాధ్యులు కుశాల్, జ్యోతిక, అమూల్య, ఆజాద్, కుమార్, రమేష్, హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత



సెల్ ఫోన్ అప్పగిస్తున్న ఎస్సై అశోక్

దామెర: పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను పోలీసులు గుర్తించి బాధితుడికి అప్పగించారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఊరుగొండ గ్రామానికి చెందిన తక్కళ్ల కేదారీశ్వర్ గత నెల 19వ తేదీన ఊరుగొండ నుంచి హనుమకొండకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో జాతీయ రహదారిపై తన సెల్ ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. కాగా డిసెంబర్ 21వ తేదీన ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా దామెర ఎస్సై కొంక అశోక్ సెల్ ఫోన్ ఆచూకి గుర్తించి కేదారీశ్వర్‌కు అప్పగించారు. దీంతో పోగొట్టుకున్న తన సెల్‌ఫోన్‌ను తనకు అప్పగించిన ఎస్సై అశోక్‌కు, సిబ్బందికి కేదారీశ్వర్ కృతజ్ఞతలు తెలిపారు. సీఈఐఆర్ గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని ఎస్సై సూచించారు. మొబైల్ పోగొట్టుకుంటే వెంటనే స్థానిక పీఎస్‌లో ఫిర్యాదు చేయాలని, పోలీసుల సలహాలు తీసుకోవాలని అన్నారు. సీఈఐఆర్ పోర్టల్‌తో మొబైన్ ఎక్కడ ఉందో తెలుస్తుందని అన్నారు. ఏఎస్సైలు సిద్ధయ్య, రాజు, హెడ్ కానిస్టే బుల్ యాకయ్య, సిబ్బంది శ్రీనివాస్, మధు, రమేష్ ఉన్నారు.

ప్రజల మదిలో చెరగని ముద్ర



నివాళులర్పిస్తున్న ఆలయ అర్చకులు

కాజీపేట: ఒకే ప్రాంగణంలో 29 దేవతామూర్తులకు ఆలయాలను నిర్మించి రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల మదిలో చెరగని ముద్రవేసిన అనంత మల్లయ్య జ్ఞాపకాలు తమను వెన్నంటే ఉంటాయని పండితుడు త్రిగుళ్ల శ్రీనివాస్ శర్మ అన్నారు. కాజీపేట 62వ డివిజన్ విష్ణుపురి కాలనీలోని స్వయంభూ శ్వేతార్క మూలగణపతి దేవాలయ సమావేశ మందిరంలో భక్తులు ఆదివారం అనంత మల్లయ్య సంస్మరణ సభను ఏర్పాటు చేశారు. ఆయన చిత్రపటానికి ఆలయ అర్చకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆలయ వైదిక కార్యక్రమాల నిర్వాహకులు రాధాకృష్ణ శర్మ, సాయికృష్ణ శర్మకు అన్ని విషయాల్లోనూ అండగా ఉంటామని భక్తులు హామీ ఇచ్చారు.

తీన్మార్ మల్లన్నకు సన్మానం



విద్యారణ్యపురి: టీఎన్‌జీఓఎస్ భవన్‌కు ఆదివారం వచ్చిన జర్నలిస్టులు తీన్మార్ మల్లన్న, సుదర్శన్, రజనీకాంత్‌ను హనుమకొండ జిల్లా టీఎన్‌జీఓఎస్ యూనియన్ అధ్యక్షుడు రాజేందర్ ఆధ్వర్యంలో టీఎన్‌జీఓఎస్ నేతలు సన్మానించారు. కార్యక్రమంలో టీఎన్‌జీఓఎస్ జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షుడు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికిల రాజేష్, కేంద్ర సంఘం నాయకులు మెయిస్ లక్ష్మీప్రసాద్, జిల్లా నాయకులు సలీం, రాజమౌళి, సురేష్, రాజేష్‌ఖన్నా, భరత్, అనూప్, హరినాథ్, రాజేశ్వర్‌రెడ్డి, భగవాన్, మల్లేశం, నవీన్, శ్రీనివాస్, ఉదయ్‌భాస్కర్, దాస్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.